సాక్షి అనంతపురం

బుధవారం । 16 । ఆగస్టు । 2023



చీనీ టన్ను రూ.18 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.18 వేలు పలికాయి.



టమాట కిలో రూ.56

కక్కలపల్లి మండీలో మంగళవారం టమాట కిలో గరిష్ట ధర రూ.56 పలికింది. అలాగే కనిష్టంగా రూ.40, సరాసరిన రూ.47 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
37.6°/22.9°

జిల్లా అంతటా మంగళవారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. గాలివేగం పెరిగింది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఒకట్రెండు ప్రాంతాల్లో తేలిక పాటి జల్లులు పడ్డాయి.

న్యూస్‌రీల్

ఖాద్రీశుడి కల్యాణోత్సవానికి పేర్లు నమోదు చేసుకోండి



కదిరి టౌన్: శ్రావణమాసం సందర్భంగా ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించే శ్రీవారి ఆర్జిత కల్యాణోత్సవ సేవలో పాల్గొనాలనుకునే వారు పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ ఈఓ వి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలలో 20, 21, 23, 24, 27, 28, 29 తేదీలతో పాటు సెప్టెంబర్‌లో 1, 3, 4, 5, 6, 11, 12వ తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి శ్రీవారి ఆర్జిత కల్యాణోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కల్యాణోత్సవ సేవ టికెట్ రూ.4 వేలు కాగా, ఒక్కో టికెట్‌పై ఐదుగురికి ప్రవేశం ఉంటుందన్నారు. ఒక్కోరోజు కేవలం 5 టికెట్లు మాత్రమే జారీ చేస్తామని పేర్కొన్నారు.

హత్య కేసులో 15 మంది అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ హమీద్‌ఖాన్

తాడిపత్రి: నందలపాడులో మూడు రోజుల క్రితం జరిగిన ఆకుల సురేంద్ర (25) హత్య కేసులో 15 మంది నిందితులను పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ హమీద్‌ఖాన్ మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో విలేకరులకు వెల్లడించారు. ఈ నెల 13న రాత్రి పది గంటల సమయంలో సురేంద్ర తన ఇద్దరు స్నేహితులైన పవన్, శివతో కలిసి కుమ్మరవీధిలోకి వెళ్లాడు. మద్యం మత్తులో ఉన్న వీరు అక్కడ అబ్దుల్ అనే వ్యక్తితో అకారణంగా గొడవకు దిగారు. అంతటితో ఆగక ఆ వీధిలోని మహిళలను అసభ్యంగా మాట్లాడుతూ బీభత్సం సృష్టించారు. దీంతో నందలపాడుకు చెందిన చాకలి నరేంద్ర, మద్దిరాల విజయ్ కుమార్, చియ్యేడు శివప్రసాద్, తాషా మాబూవలి, చాకలి నాగార్జున, షేక్ ముస్తఫా, చాకలి కమలాకర్, షేక్ అలీ, రజక శివ, తలారి రామపుల్లయ్య, తలారి లక్ష్మీనారాయణ, అకుల సయ్యద్ ఆసిఫ్‌తో పాటు మరో ముగ్గురు తిరగబడ్డారు. కర్రలు తీసుకుని దాడి చేసేందుకు ప్రయత్నించగా గమనించిన ఆకుల సురేంద్ర, పవన్, శివ బైక్‌పై పరారయ్యారు. అయినా వారు వెంబడించి ఆకుల సురేంద్రపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన సురేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పై 15 మంది నిందితులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. నిందితుల్లో ముగ్గురు మైనర్లు ఉన్నారన్నారు.

వారిపై సస్పెన్షన్, షోకాజ్ ఎత్తివేత



మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

అనంతపురం క్రైం: శింగనమల నియోజకవర్గం మడుగుపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త తలారి బయన్నపై విధించిన సస్పెన్షన్, ఎస్సీ సెల్ నాయకుడు చామలూరు రాజగోపాల్‌కు జారీ చేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఎంపీ తలారి రంగయ్యపై బయన్న, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిపై చామలూరు రాజగోపాల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో అధిష్టానం ఆదేశాలతో వారిపై ఇదివరకు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వారిచ్చిన సంజాయిషీ పట్ల అధిష్టానం సంతృప్తి చెందిందన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఆ ఇద్దరిపై సస్పెన్షన్, షోకాజ్ నోటీసును ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు.

అనితకు ఆపరేషన్ సక్సెస్



చికిత్స పొందుతున్న అనిత

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ భార్య అనితకు బెంగళూరులో వైద్యులు చేసిన శస్త్రచికిత్స విజయవంతమైంది. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దాదాపు 10 గంటల పాటు శ్రమించి, అనిత ప్రాణాలను వైద్యులు కాపాడారు. రాయలసీమ జిల్లాల వారీగా పోలీసుల సహాయ, సహకారాలతో త్వరంలో సంపూర్ణ ఆరోగ్యంతో అనిత ఇంటికి చేరుకోబోతుండడంపై జిల్లా పోలీసులు హర్షం వ్యక్తం చేశారు.





అనంతపురంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 77వ స్వాతంత్య్ర వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



మహిళల భద్రత కల్పించే 'దిశ'గా పోలీసుల స్కూటర్ ర్యాలీ

అగ్రస్థానంలో అనంత



జాతీయ జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్ గౌతమి

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సమష్టి కృషితో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో 77వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం తన సందేశాన్ని వినిపించారు. దేశ స్వాతంత్య్రం కోసం జీవితాలను అర్పించిన మహనీయులందరినీ స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. దేశం, ప్రాంతం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో సరికొత్త అధ్యాయం మొదలైందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యుదయమే పరమావధిగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. అన్నిరంగాల్లో జిల్లాను అగ్రగామిగా ఉంచేందుకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వివిధ రంగాలకు సంబంధించిన ప్రగతిని వివరించారు.

–అనంతపురం అర్బన్:



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- ఘనంగా 77వ స్వాతంత్య్ర వేడుకలు

విద్యకు సమున్నత స్థానం

విద్యారంగానికి ప్రభుత్వం సమున్నతస్థానం కల్పించి పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. జిల్లాలో మనబడి నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చింది. డిజిటల్ బోధనతో ప్రమాణాలు మెరుగుపరిచింది. అమ్మ ఒడి పథకం, జగనన్న గోరుముద్ద పథకంతో బడిలో పిల్లల హాజరు శాతం పెంచింది.

సొంతింటి కల సాకారం...

పేదలకు సొంతింటి కల సాకారం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకం కింద జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 76,169 మంది లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేసింది. ఏపీ టిడ్కో ద్వారా 12,096 గృహాల నిర్మాణాలు చేపట్టింది. ఇంటి పట్టాలతో పాటు స్థలం కలిగి ఉండి హక్కులేని 34,335 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేసింది. 90 రోజుల్లో ఇంటి పట్టా పథకం కింద 5,388 మందికి పట్టాలు మంజూరు చేసి స్థలాన్నీ స్వాధీనం చేసింది. జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం కింద 3,31,797 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించింది.

ఆరోగ్యానికి పెద్దపీట...

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 3,257 వ్యాధులకు ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోంది. జిల్లాలో పథకం కింద ఈ ఏడాది జూలై నాటికి 2.21 లక్షల మందికి శస్త్ర చికిత్సలు చేసి రూ.512.70 కోట్లు ఖర్చు చేసింది. ఫ్యామిలీ డాక్టర్ విధానం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా పేదలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ చేసింది.

మహిళలకు ఆసరాగా...

ప్రభుత్వం మహిళలకు ఆసరా కార్యక్రమాలు అమలు చేస్తోంది. 2019 నాటికి ఉన్న సంఘాల మొత్తం బ్యాంక్ అప్పు నిల్వను వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 2020 సంవత్సరం నుంచి నాలుగు విడతల్లో చెల్లిస్తూ వస్తోంది. ఈ ఏడాది మూడవ విడతగా 31,229 సంఘాలకు రూ.236.66 కోట్లు సంఘం సభ్యుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసింది. వైఎస్సార్ సున్నావడ్డీ కింద ఇప్పటి వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 41,956 సంఘాలకు రూ.175 కోట్లు వాటి ఖాతాలో జమ చేసింది. జగనన్న తోడు పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 23,776 మంది చిరువ్యాపారులకు రూ.24.97 కోట్లు అందించింది. బ్యాంకు లింకేజీ ద్వారా 4,607 స్వయం సహాయక సంఘాలకు రూ.355 కోట్లు మంజూరు చేసింది. ఉన్నతి కార్యక్రమం ద్వారా జీవనోపాధుల కోసం 415 మందికి రూ.2.15 కోట్లు అందించింది. వైఎస్సార్ చేయూత ద్వారా 2022–23లో 1,48,163 మంది మహిళలకు రూ.377.54 కోట్లు సాయం మంజూరు చేసింది.

సంక్షేమం లక్ష్యంగా...

సంక్షేమం లక్ష్యంగా కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాల అమలుతో పేదింటి పిల్లలు హాయిగా చదువుకునే అవకాశం కల్పించింది. జగనన్న చేదోడు, వైఎస్సార్ కాపు నేస్తం, ఈ బీసీ నేస్తం, వైఎస్సార్ వాహన మిత్ర, వైస్సార్ నేతన్న నేస్తం, చేనేత ముద్ర పథకం, వైఎస్సార్ పెన్షన్ కానుకతో ఆయా వర్గాలకు ఇతోధిక సాయం అందించింది.

పారిశ్రామిక అభివృద్ధి

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి దారా ఉపాధి కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 1,131 సూక్ష్మ, చిన్న, మధ్య రతహా పరిశ్రమలను రూ.72 కోట్లతో స్థాపన జరిగింది. తద్వారా 4,015 మంది ఉపాధి కల్పించాం. జిల్లాలో ఏపీఐఐసీ ద్వారా 2,149 ఎకరాలు భూమిని సేకరించి ఎనిమిది ఇండస్ట్రియల్ పార్కులను, ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేశాం. ఇందులో 339 యూనిట్లను స్థాపించి 3,922 మందికి ఉపాధి కల్పించాం. ఇంకా పరిశ్రమల ఏర్పాటుకు 1,041 ఎకరాల భూమిని సేకరించి సిద్ధంగా ఉంచాం. ప్రస్తుతం రాప్తాడు ఎంఎస్ఎంఈ పార్కులో 322 ప్లాట్లను పరిశ్రమల స్థాపనకు సిద్ధంగా ఉంచాం.

- వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కింద జిల్లాలో 503 గ్రామాల్లో రీ–సర్వే చేపట్టాం. ఉపాధి హామీ ద్వారా 4.67 లక్షల మంది కూలీలకు 84.22 లక్షలు పనిదినాలు ఉపాధి కల్పించాం. ఈ ఏడాది పండ్ల తోటల పెంపకం కింద 5,687 ఎకరాల్లో మంజూరు చేశాం. అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా 76 పనులు చేపట్టాం. ఈ ఏడాదిలో రూ.63.47 కోట్లు విలువచేసే ఏడు సమగ్ర నీటి యాజమాన్య ప్రాజెక్టుల నీటి సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టాం. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.268 కోట్ల వ్యయంతో 138 రహదారులు, 402.25 కిలోమీటర్ల పొడవునా రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేశాం. ఉపాధి పథకం కింద రూ.154.39 కోట్ల వ్యయంతో 368.3 కిలోమీటర్ల మేర 1,884 రహదారి నిర్మాణ పనులు మంజూరు చేశాం' అని మంత్రి వివరించారు.

కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరి సాంబశివారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (దేవదాయ శాఖ) జ్వాలాపురం శ్రీకాంత్, ఏడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

'అన్నదాతకు తోడుగా...

అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా తోడుగా నిలుస్తోంది. జిల్లాలో రైతుభరోసా–పీఎం కిసాన్ ద్వారా సాయం, కౌలు రైతులకు పంటల సాగు పత్రాల పంపిణీ, ఖరీఫ్–2021కు సంబంధించి సున్నా వడ్డీ రుణాలు, ఖరీఫ్–2022లో ఉచిత పంటల బీమా, 2022–23 ఖరీఫ్ పంట నష్టానికి పరిహారం అందించి ఆదుకుంది. పశునష్ట పరిహార పథకం కింద పాడి రైతులకు అండగా నిలిచింది. వైఎస్సార్ జలకళ పథకం కింద ఉచితంగా బోరుబావులు తవ్వించింది. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించింది. ఉద్యాన అభివృద్ధి మిషన్ ద్వారా నూతన పండ్ల తోటల విస్తరణ, రక్షిత సేద్యం, ఫారం పాండ్స్, ఇతర ప్రోత్సాహకాలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. 100 శాతం డ్రిప్ వాడుతున్న జిల్లాగా మార్చే దిశగా చర్యలు చేపట్టాం.

ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

నీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గత ఏడాది తుంగభద్ర ఎగువ కాలువ ద్వారా 85,398 ఎకరాలకు సాగు నీరు అందించాం. వివిధ కాలువల ఆధునికీకరణ పనులకు రూ.1,213.55 కోట్లు ఖర్చు చేశాం. అనంత వెంకటరెడ్డి హంద్రీ–నీవా కాలువ సామర్థ్యాన్ని 6,300 క్యూసెక్కుల ప్రవాహం వచ్చేందుకు కాలువ వెడల్పు కోసం రూ.6,182.20 కోట్లు అంచనాతో పనులు ప్రారంభించాం. భైరవాని తిప్ప, అప్పర్ పెన్నా ప్రాజెక్టులను హంద్రీ–నీవా నీటితో నింపేందుకు ప్రభుత్వం రూ.1,770 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 1.22 లక్షల ఎకరాల ఆయకట్టు అభివృద్ధి అవుతుంది. జీడిపల్లి జలాశయం కింద ఉన్న ప్రజలకు పునరావాసం కల్పించేందుకు రూ.83 కోట్ల ఖర్చుతో చర్యలు చేపట్టాం. రూ.39.03 కోట్ల ఖర్చుతో చిన్న నీటి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టాం.



స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం, నదీం అహ్మద్, మెట్టు గోవిందరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



ఏడీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత, పామిడి వీరా, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి తదితరులు

శ్రావణం.. ఆధ్యాత్మిక వైభవం







మురడి, నేమకల్లు, కసాపురం ఆంజనేయస్వామి దేవాలయాలు

- రేపటి నుంచి శ్రావణ మాసం ప్రారంభం
- ముస్తాబైన హనుమద్ క్షేత్రాలు
- ప్రత్యేక ఏర్పాట్లలో దేవదాయ శాఖ

రాయదుర్గం/బొమ్మనహాళ్: శ్రావణం.. ఆధ్యాత్మిక మాసం. భగవన్నామ స్మరణతో తెలుగు లోగిళ్లు మార్మోగుతాయి. ఇంతటి పవిత్రమైన మాసం కావడంతో భక్తులు కఠోర నియమ, నిష్టలు పాటిస్తారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే శ్రావణంలో నాగపంచమి, రాఖీ పౌర్ణమి, వరలక్ష్మీ వ్రతం, మంగళగౌరీ వ్రతం, శ్రీకృష్ణ జన్మాష్టమి, పొలాల అమావాస్య తదితర పండుగలు వస్తాయి. దీంతో ఇళ్లు ఆలయాలను తలపిస్తాయి. భక్తుల కొంగుబంగారమైన అంజన్నను ఈ మాసంలో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారు. వ్యాసరాయలు కాలంలో ఒకే గడియలో మురడి (డి.హిరేహాళ్ మండలం), నేమకల్లు (బొమ్మనహాళ్ మండలం), కసాపురం (గుంతకల్లు మండలం)లో ప్రతిష్టించిన ఆంజనేయ స్వామి విగ్రహాలు ఎంతో మహిమాన్వితమైనవని భక్తులు చెప్పుకుంటారు. శ్రావణంలో ఈ మూడు ఆలయాలను ఒకేరోజులో దర్శించుకుంటే పుణ్యం లభిస్తుందనేది నమ్మకం. అందుకే ఈ ఆలయాలను దర్శించుకునేందుకు ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు.

ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

శ్రావణంలో మూడు ఆంజనేయస్వామి (మురడి, నేమకల్లు, కసాపురం) ఆలయాలను భక్తులు దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మాసంలో ప్రతి శని, మంగళవారాల్లో భక్తుల కోసం 'హనుమాన్ దర్శన్' పేరుతో ఆర్టీసీ 100 – 120 దాకా ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతోంది. జిల్లాలో ఏడు ఆర్టీసీ డిపోల పరిధిలో ఈ నెల 19 నుంచి సెప్టెంబర్ 12 వరకు ఈ బస్సులు తిరుగుతాయి.

టిక్కెట్ ధరలు ఖరారు చేశాం



మురడి, నేమకల్లు, కసాపురం ఆంజనేయస్వామి ఆలయాల సందర్శన కోసం 'హనుమాన్ దర్శన్' పేరుతో నడిపే బస్సులకు డిపోల వారీగా రాను, పోను టిక్కెట్ ధరలను ఖరారు చేశాం. అనంతపురం డిపో నుంచి పెద్దలకు రూ.450, పిల్లలకు రూ.225, గుత్తి నుంచి పెద్దలకు రూ.425, పిల్లలకు రూ.215, గుంతకల్లు నుంచి పెద్దలకు రూ.438, పిల్లలకు రూ.220గా నిర్ణయించాం. రాయదుర్గం నుంచి పెద్దలకు రూ.388, పిల్లలకు రూ.195, తాడిపత్రి నుంచి పెద్దలకు రూ.538, పిల్లలకు రూ.270, ఉరవకొండ నుంచి పెద్దలకు రూ.388, పిల్లలకు రూ.195 చొప్పున చార్జీ వసూలు చేస్తాం.

– రమేష్, ఇన్‌చార్జ్ ఆర్‌ఎం, ఆర్టీసీ

ఆలయాల్లో ప్రత్యేక సౌకర్యాలు



ఈ శ్రావణమాసంలో మురడి, నేమకల్లు, కసాపురం ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రాలకు భక్తుల సంఖ్య అధికంగానే ఉండవచ్చని భావిస్తున్నాం. అందుకు తగ్గట్టుగానే ఆలయాల వద్ద బారికేడ్లు, పందిర్లు, వాహనాల పార్కింగ్, శని, మంగళవారాల్లో అన్నదానం లాంటి కార్యక్రమాలు చేపట్టాం. భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహిస్తున్నాం. స్వామి సేవలో తరిస్తూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చేవారిని వలంటీర్లగా నియమించి సేవలు అందేలా కృషి చేస్తాం.

– నరసింహారెడ్డి, ఈఓ, రాయదుర్గం

త్వరలో నిజాలు నిగ్గు తేలుస్తాం

- శ్యామల కేసుపై ఎస్పీ శ్రీనివాసరావు



అనంతపురం శ్రీకంఠం సర్కిల్: కళ్యాణదుర్గం మండలం ఈస్ట్‌కోడిపల్లికి చెందిన శ్యామల కేసుకు సంబంధించి త్వరలోనే నిజాలు నిగ్గ తేలుస్తామని ఎస్పీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన మంగళవారం ఎస్పీ కార్యాలయ ఆవరణంలోని కాన్ఫరెన్స్ హాలులో మీడియాకు వెల్లడించారు. ఈ నెల 10న ఈస్ట్ కోడిపల్లిలో ఓ ఇంట్లో మహిళ, మరో వ్యక్తి కలసి ఉండగా స్థానికులు తలుపులకు తాళం వేసినట్లు కళ్యాణదుర్గం రూరల్ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారమందింది. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని తాళం తీసి ఇంట్లో ఉన్న శ్యామల, బోయ హరిలను బయటకు తీసుకువచ్చారు. స్థానికుల సమక్షంలో విచారణ చేపట్టారు. బోయ హరితో పాటు ఇంట్లో ఉన్న మహిళ చేష్టలు మంచివి కావని స్థానికులు తెలిపారు. వీరిలాగే కొనసాగితే ఎవరైనా ఆమెకు హాని తలపెట్టే అవకాశం ఉందని భావించి తాము ఆ ఇంటికి తాళం వేశామని ఎస్ఐ సుధాకర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రాథమికంగా అన్ని కోణాల్లో ఆరా తీసిన ఎస్ఐ అప్పటికే రాత్రి కావడంతో ఇద్దరినీ వారి కుటుంబ సభ్యులకు అప్పగించి, ఉదయాన్నే స్టేషన్‌కు రావాలని సూచించి వెళ్లిపోయారు. 11న ఉదయం శ్యామల పోలీసుస్టేషన్‌కు వెళ్లి ముందు రోజు జరిగిన దానికి భిన్నంగా ఫిర్యాదు చేసింది. బోయ హరి తనను మూడు నెలలుగా వేధిస్తున్నాడని, లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నాడని అందులో పేర్కొంది. విచారణ చేసి చర్యలు తీసుకోవాలని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది. 14న ఎస్పీ కార్యాలయంలో జరిగిన 'పోలీస్ స్పందన'కు ప్రజా సంఘాల నాయకులతో కలసి వచ్చిన శ్యామల తనను ఏడాది కిందట ఐదుగురు సామూహిక అత్యాచారం చేసినట్లు ఫిర్యాదు చేసింది. మీడియా ముందు ఇదే విషయాన్ని వెల్లడించింది. సదరు మహిళకు న్యాయం చేయడం కోసం ముందుగా కేసు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. తదుపరి చట్టపరమైన చర్యలలో భాగంగా విచారణ చేపట్టామన్నారు. శ్యామలకు ఎలాంటి ఇబ్బందులున్నా చట్టపరిధిలో పోలీసులు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కిందిస్థాయి పోలీసులు ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఉంటే చర్యలు తీసుకోవాలని డీఎస్పీ శ్రీనివాసులును ఎస్పీ ఆదేశించారు. శ్యామల ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలని ఆదేశాలు చేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ విజయభాస్కరరెడ్డి, కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులులు పాల్గొన్నారు.




మొదటి బహుమతి దక్కించుకున్న విద్యాశాఖ శకటం (ఇన్‌సెట్) మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకుంటున్న డీఈఓ సాయిరాం




రెండో బహుమతి సాధించిన వ్యవసాయశాఖ శకటం (ఇన్‌సెట్) జ్ఞాపికను అందుకుంటున్న డీఏఓ ఉమామహేశ్వరమ్మ




తృతీయ బహుమతి సాధించిన ఐసీడీఎస్ శకటం (ఇన్‌సెట్) పీడీ శ్రీదేవికి జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ గౌతమి

ఉత్తమ సేవలకు ప్రశంస



మంత్రి పెద్దిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పోలీసు జాగిలం

అనంతపురం అర్బన్/కల్చరల్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అనంతపురంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటాయి. మెరుగైన పనితీరుతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన 266 మంది ఉద్యోగులకు ఉత్తమ అవార్డులను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రదానం చేశారు. వీరిలో 15 మంది జిల్లా స్థాయి అధికారులు, 251 మంది ఉద్యోగులు ఉన్నారు. అంతకు ముందు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ జ్ఞాపికలు అందజేశారు. వివిధ శాఖల ప్రగతిని చాటుతూ ప్రదర్శించిన శకటాల్లో విద్య, వ్యవసాయ, ఐసీడీఎస్ శకటాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. స్వాతంత్య్ర సమరయోధుడు పెద్దిగొంది కొండప్ప వారసులైన సీనియర్ న్యాయవాది విఠల్ కుటుంబసభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డీఐజీ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, ఎస్పీ కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ కుశాల్‌జైన్ పాల్గొన్నారు.



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి (చిత్రంలో) ఎమ్మెల్యేలు జొన్నలగడ్డ పద్మావతి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అధికారులు



సాంస్కృతిక ప్రదర్శనలో పోలీస్ ప్రీ స్కూల్ విద్యార్థులు



కార్యక్రమాలను సెల్‌ఫోన్లలో చిత్రీకరిస్తున్న దృశ్యం



పరేడ్‌ను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తున్న విద్యార్థులు



డీఆర్వో గాయత్రీదేవికి ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (చిత్రంలో) కలెక్టర్ గౌతమి, డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు



అనంతపురం ఆర్డీఓ మధుసూదన్ | గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర | కళ్యాణదుర్గం ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి | స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి | స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు | ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ శివకుమార్ | మత్స్య శాఖ అధికారి శాంతి | గిరిజన సంక్షేమ శాఖ అధికారి అన్నాదొర | డీవీఈఓ వెంకటరమణ నాయక్ | విజయభాస్కర్ రెడ్డి, ఏఎస్పీ | ప్రసాద్‌రెడ్డి, డీఎస్పీ



శ్రీనివాసులు, డీఎస్పీ | యుగంధర్, సీఐ | తేజో మూర్తి, సీఐ | వలీబాషు, ఎస్‌ఐ | సుభద్రమ్మ, ఎస్‌ఐ | ఆంజనేయులు, ఎస్‌ఐ | నబీరసూల్, ఎస్‌ఐ | రామకృష్ణ, ఎస్‌ఐ | మసూద్ వలి, ఏఆర్ఎస్‌ఐ | రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఎస్‌ఐ | మక్బూల్, ఆర్ఎస్‌ఐ | శ్రీకాంత్, ఎస్‌ఐ | నాగమధు, ఎస్‌ఐ



రామారావు, ఎస్‌ఐ | లక్ష్మీనాయక్, అగ్రికల్చర్ఏడీ | వాణిశ్రీ, తహసీల్దార్ | విజయలక్ష్మి, తహసీల్దార్ | రమణారెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ | రామ్మోహన్, ఈఈ | ఆదినారాయణ, డీఈ | శ్రీమన్నారాయణ, డీఈ | నెట్టికంటయ్య, ఉద్యాన అధికారి | బ్రహ్మయ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ | లింగమయ్య, అగ్ని మాపకశాఖ ఏడీ | రవీంద్రనాథ్, డీఈ | రమేష్, ఏపీఓ

రైల్వే డివిజన్ అభివృద్ధికి తోడ్పడాలి

- డీఆర్ఎం మనీష్ అగర్వాల్



గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్ఎం

గుంతకల్లు: ఉద్యోగులు సవాళ్లను అధిగమించి గుంతకల్లు రైల్వే డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తోడ్పడాలని డీఆర్ఎం మనీష్ అగర్వాల్ సూచించారు. మంగళవారం స్థానిక రైల్వే క్రీడా మైదానంలో 77వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. రైల్వే రక్షక దళాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కేడెట్ల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం రైల్వే స్కూల్, చందమామ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గుంతకల్లులోని జీఆర్పీ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చౌడేశ్వరి, నక్కనదొడ్డి సమీపంలోని ఐఓసీ డిపోలో సీనియర్ మేనేజర్ దాస్ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు.

సీఎం జగన్‌తో గ్రామ స్వరాజ్యం సాకారం



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా

అనంతపురం క్రైం: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సాకారం చేస్తున్నారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. మంగళవారం ఆయన స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే పాలన తెచ్చారన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ జగనన్న పాలన దేశానికే ఆదర్శమన్నారు. పైలా నరసింహయ్య మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగన్ పాలన కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం, బీసీ కమిషన్ సభ్యుడు కిష్టప్ప, డీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, పార్టీ జోనల్ ఇన్‌చార్జ్‌లు రమేష్‌గౌడ్, నాగరాజు, రాజారాం, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, మదన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లాబేగ్, నాయకులు పాల్గొన్నారు.

విప్ కాపు ఔదార్యం



రాయదుర్గం: ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఔదార్యం చాటుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్ మృతి చెందగా, భార్య అనిత బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఆమె చికిత్స కోసం తన వంతు సాయంగా రూ.లక్ష నగదును ఏఎస్పీ విజయభాస్కర్‌రెడ్డికి అందించారు.

క్లుప్తంగా

ఏఐటీయూసీ శిక్షణ సమ్మేళనాలు

అనంతపురం అర్బన్: ఏఐటీయూసీ రాష్ట్ర స్థాయి శిక్షణ సమ్మేళనాలు అనంతపురంలో సెప్టెంబరు 15 నుంచి 17 వరకు నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సమ్మేళనాల పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నాయకులు కృష్ణుడు, శ్రీనివాసులు, నాగవేణి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం


అశోక్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న టీచర్లు

రాప్తాడురూరల్: వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్‌కుమార్‌రెడ్డిని 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. అనంతపురంలోని ఉపాధ్యాయ భవనంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంటీఎస్ టీచర్ల సర్వీస్ 62 ఏళ్ల వరకు కొనసాగింపు, రెగ్యులర్ చేసేందుకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వేతనాలు చెల్లింపుల విషయంపైన, సుదూర ప్రాంతాల్లో పని చేసే ఎంటీఎస్ టీచర్లను సర్దుబాటు చేసే విషయంపైనా మాట్లాడతామని వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం అశోక్‌కుమార్‌రెడ్డి పాటు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1998 డీఎస్సీ ఎంటీఎస్ టీచర్లు పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

- కాపాడిన పోలీసులు, స్థానికులు


వృద్ధుడు వెంకటస్వామిని కాపాడి కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

ఉరవకొండ: మండల పరిధిలోని పెన్నహోబిలం సమీపంలోని తుంగభద్ర కాలువలోకి దూకి వృద్ధుడు నేసే వెంకటస్వామి ఆత్మహత్యకు యత్నించారు. అయితే స్థానికులు అతన్ని కాపాడేయత్నం చేశారు. పోలీసు అవుట్ పోస్టుకు సమాచారం ఇవ్వగా ఎస్‌ఐ వెంకటస్వామి, కానిస్టేబుళ్లు కులశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, రవికుమార్ అక్కడికి చేరుకొని నీటిలో కొట్టుకుపోతున్న వృద్ధుడిని కాపాడారు. ఎస్‌ఐ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని నేసే వెంకటస్వామికి ఇద్దరు కుమారులున్నారని, వారిద్దరూ తండ్రిని తమ వద్ద ఉంచుకోవడానికి ఇష్టపడలేదన్నారు. ఈ నేపథ్యంలో వెంకటస్వామి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. వృద్ధుడికి కౌన్సిలింగ్ ఇచ్చి ఉరవకొండలోని వృద్ధాశ్రమంలో చేర్పించి ఆశ్రమం కల్పిస్తామన్నారు.

ముత్యాలమ్మతల్లికి జాతీయ పతాక వస్త్రధారణ


నసనకోట ముత్యాలమ్మను జాతీయ పతాకం రంగులతో అలంకరించిన దృశ్యం

అనంతపురం కల్చరల్: స్థానిక హెచ్చెల్సీ కాలనీలో నసనకోట ముత్యాలమ్మ తల్లిని జాతీయ పతాకం రంగులతో అలంకరించారు. మంగళవారం ఉదయం 77వ స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపకుడు, కార్పొరేటర్ గురుశేఖర్ బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

కనగానపల్లి: మండలంలోని తల్లిమడుగుల, కేఎస్ పాళ్యం గ్రామాల్లో మంగళవారం మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేడుకలు చివరి రోజు నిర్వహించిన జలధి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పీర్ల స్వాములను అగ్నిగుండ ప్రవేశం చేయించి, భక్తుల కోలాహలాలతో జలధికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా కనగానపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మహనీయుల బాటలో నడవాలి

- జిల్లా కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: మహనీయుల బాటలో అందరం నడవాలని కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జేసీ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ కుశాల్‌జైన్, డీఆర్‌ఓ గాయత్రిదేవి, పరిపాలనాధికారి శ్రీధర్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఐపీఆర్‌ఓ గురుస్వామిశెట్టి జెండా ఆవిష్కరించారు. ఏఈ రామాంజనేయులు, పీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

'అనంత'ను ఆదర్శనగరంగా తీర్చిదిద్దుదాం

అనంతపురం క్రైం: నగరపాలక సంస్థ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య పాల్గొన్నారు. కమిషనర్ భాగ్యలక్ష్మి, అదనపు కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సావిత్రి, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఎస్‌ఈ నాగమోహన్, ఏసీపీ బాలాజీ, టీపీఓ శిరీష, కార్పొరేటర్లు కమల్ భూషణ్, దుర్గాదేవి, సాకే చంద్రకళ, రాజేశ్వరి, రమణ, బాలాంజనేయులు, సంపంగి రామాంజనేయులు, పాల్గొన్నారు.

అనంతపురం సెంట్రల్: ఏపీఎస్‌ఆర్టీసీ జోనల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మంజుల, ఆర్‌ఎం సుమంత్ ఆర్ ఆదోని, డిప్యూటీ సీటీఎం రమేష్‌కుమార్ జెండా ఎగురవేశారు. జిల్లా వ్యాప్తంగా 9 మందికి ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు.

మహనీయుల స్ఫూర్తితోనే సుపరిపాలన

అనంతపురం సిటీ: జెడ్పీ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ జెండాను ఆవిష్కరించారు. పీఆర్ ఈఈలు మల్లికార్జున, శంకరయ్య, సీఈఓ భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్, జెడ్పీ ఉద్యోగులు, మాజీ సైనికులు పాల్గొన్నారు. పంచాయతీరాజ్ జిల్లా కార్యాలయంపై ఎస్‌ఈ భాగ్యరాజ్ జెండా ఎగురవేశారు. రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి, రైల్వే స్టేషన్‌పై మేనేజర్ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. బీఎస్‌ఎన్‌ఎల్, తపాలా కార్యాలయంపైనా మూడు రంగుల జెండా రెపరెపలాడింది.

అనంతపురం క్రైం: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆవరణలో జెండా ఆవిష్కరించారు. ఉత్తమ వైద్యులు, స్టాఫ్ నర్సులు, తదితర సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆర్‌ఎంఓ డాక్టర్ పద్మజ, అసిస్టెంట్ ఆర్‌ఎంఓలు డాక్టర్ అభిషేక్, డాక్టర్ సునీత, ప్రొఫెసర్లు డాక్టర్ బీమసేనాచార్, డాక్టర్ షంషాద్‌బేగం, డాక్టర్ వైద్యనాథ్, డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలు వీరే: డాక్టర్ నూరుల్లా ఖాన్ (ఎమర్జెన్సీ మెడిసిన్), డాక్టర్ నాగార్జున రెడ్డి, డాక్టర్ మహేష్‌బాబు, డాక్టర్ కళ్యాణ్ (మెడిసిన్), డాక్టర్ కే నివేదిత, డాక్టర్ హర్షిత (ఓబీజీ), డాక్టర్ రాఘవేంద్రరాజు (ఆర్థో) డాక్టర్ ఎల్ మనోహర్‌రెడ్డి, డాక్టర్ ఆర్. నారాయణ (సర్జరీ), డాక్టర్ టీ మధుసూదన్, డాక్టర్ శ్రావణలక్ష్మి, (అనస్తీషియా), డాక్టర్ వైఎంఎస్ ప్రసాద్ (అప్తమాలజీ), డాక్టర్ డీ రజిత, డాక్టర్ పీ నీలూఫర్ (సివిల్ అసిస్టెంట్ సర్జన్), జగదీష్ (ఫార్మసిస్ట్), డాక్టర్ కే దినకర్(రేడియేషన్ అంకాలజీ), డాక్టర్ వీ శశాంక్ (డీ అడిక్షన్ సెంటర్), డాక్టర్ బీ వరదరాజులు (సైకియార్టీ), డాక్టర్ హెచ్ నాగశ్రీధర్ రావు (పల్మనరీ మెడిసిన్), డాక్టర్ నిహారిక (ఈఎన్‌టీ), డాక్టర్ ఎన్ ప్రవీణ్‌దీన్‌కుమార్, డాక్టర్ ప్రత్యూష(పీడియాట్రిక్స్), డాక్టర్ మనోరంజన్ రెడ్డి, డాక్టర్ రాజేంద్రనాయుడు (రేడియాలజీ).

డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో: డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఆవరణంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ యుగంధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతి అక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుజాత, డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు. అనంతపురం అగ్రికల్చర్: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)లో చైర్‌పర్సన్ ఎం.లిఖిత, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్)లో చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డులో చైర్మన్ ఫయాజ్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో డీఏవో ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జేడీ డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం, ఉద్యానశాఖ కార్యాలయంలో డీహెచ్‌వో బి.రఘునాథరెడ్డి, ఏపీఎంఐపీ పీడీ జి.ఫిరోజ్‌ఖాన్, పట్టుశాఖ కార్యాలయంలో డీఎస్‌వో ఆంజనేయులు, వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయంలో ఏడీ రవి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

రాప్తాడురూరల్: రూరల్ మండలం పీఏసీఎస్ చైర్మన్ గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. సొసైటీ సీఈఓ శ్రీనివాసులు, డైరెక్టర్లు బొమ్మన ఆదినారాయణ, బి.ఆదినారాయణ పాల్గొన్నారు.

అనంతపురం కల్చరల్: విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో అబ్దుల్ సత్తార్ నేతృత్వంలో స్వాతంత్య్ర వేడుకలు జరిపారు. నెహ్రూ యువకేంద్ర కార్యాలయంలో జండావిష్కరణ చేశారు.

రాప్తాడురూరల్: అనంతపురం నగరం, రూరల్ పరిధిలోని వివిధ పాఠశాలలు, కార్యాలయాల్లో మంగళవారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్కూళ్లల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆత్మకూరు: ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ హేమలత, వైస్ ఎంపీపీ నీలిమ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శివశంకర్, ఈవోఆర్డీ దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. సర్పంచ్ వరలక్ష్మి, ఉప సర్పంచ్ తైదుల శివారెడ్డి , వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి జెండా ఎగరవేశారు.

రాప్తాడు: మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్ లక్ష్మీ నరసింహ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, ఎస్‌ఐ ఆంజనేయులు, ఎంఈఓ ఎంఈఓ మల్లికార్జున, పీహెచ్‌సీ డాక్టర్ శ్రావణి, ఆయుష్ వైద్యాధికారి మల్లేశ్వరమ్మ, ఏఓ వెంకటేశ్వర ప్రసాద్, ఏపీఎం శివకుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ బోయ రామాంజినేయులు, మండల కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో జాతీయ పతాకానికి వందనం సమర్పిస్తున్న కలెక్టర్ గౌతమి, జేసీ కేతన్‌గార్గ్


జెండా ఎగురవేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ


జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే 'అనంత', మేయర్ వసీ

వర్సిటీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలు

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ అనంతపురం, సెంట్రల్ యూనివర్సిటీ, జిల్లా కోర్టులో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్కేయూ వీసీ మాచిరెడ్డి రామకృష్ణా రెడ్డి భారత మహిళా క్రికెటర్ బి. అనూష, అంతర్ వర్సిటీల సాఫ్ట్‌బాల్ ట్రోఫీల్లో చాంపియన్‌షిప్‌గా నిలిచిన విద్యార్థులను, చైనాలో జరిగిన వరల్డ్ యూనివర్సిటీస్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొన్న ఎం. చెలిమి ప్రత్యూషను, రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొన్న ఎం.వీర నారాయణ, నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్ దక్కించుకున్న కే సాయి వెంకట్‌ను వీసీ సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ కృష్ణకుమారి పాల్గొన్నారు. జేఎన్‌టీయూఏలో వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన పాల్గొని జెండా ఎగురవేశారు. రెక్టార్ ప్రొఫెసర్ ఎం. విజయకుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి. శశిధర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణాకాంతి, స్పోటర్స్ సెక్రటరీ డాక్టర్ జి. జోజిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శారద పాల్గొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో వీసీ ఎస్‌ఏ కోరి జాతీయ జెండా ఎగురవేశారు. ఎస్కేయూ యూనివర్సిటీ మాజీ వీసీ వీవీఎన్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో అనంత రాముడు జెండా ఎగురవేశారు. ఏఓ నరసింహా రావు పాల్గొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమ జెండా ఎగురవేశారు. మాజీ చైర్మన్ ఎల్‌ఎం మోహన్ రెడ్డి, కార్యదర్శి పి. రమ, ఉపగ్రంథాలయ అధికారి వి. సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.


సివిల్ అసిస్టెంట్ సర్జన్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు


భారత మహిళా క్రికెటర్ బి.అనూషకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎస్కేయూ వీసీ రామకృష్ణా రెడ్డి


సమాచార శాఖ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డీఐపీఆర్‌ఓ గురుస్వామిశెట్టి


జెండావిష్కరణ చేస్తున్న విశ్రాంత ఉద్యోగులు


సెంట్రల్ యూనివర్సిటీలో జెండా ఆవిష్కరిస్తున్న వీసీ ఎస్‌ఏ కోరి


జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జెండాను ఎగురవేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమ


ముట్టాల సబ్ స్టేషన్ వద్ద స్వాతంత్య్ర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


పట్టుశాఖ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు


జేఎన్‌టీయూ అనంతపురంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వీసీ జింకా రంగజనార్దన


రాప్తాడు వద్ద జెండా ఎగురవేస్తున్న ప్రజాప్రతినిధులు


ఆత్మకూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ హేమలత


జెండా వందనం చేస్తున్న డీసీసీబీ చైర్‌పర్సన్ ఎం.లిఖిత, అధికారులు


జెండా వందనం చేస్తున్న ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల


జెండా ఎగురవేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి


స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజా రవాణా అధికారి సుమంత్ ఆర్ ఆదోని

బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ప్రమాద బీమా


చెక్కు అందుకుంటున్న బాధితుడు సురేంద్రరెడ్డి

అనంతపురం సిటీ: తాడిపత్రికి చెందిన సురేంద్రరెడ్డికి ప్రమాద బీమా కింద రూ.10లక్షలు మంగళవారం అందించారు. తాడిపత్రికి చెందిన సునీల్ కుమార్‌రెడ్డి అనే యువకుడి పేరిట సబ్ పోస్టాఫీస్ పోస్టుమాన్ తపాలా బీమా చేయించాడు. వైఎస్సార్ కడప జిల్లా ఏటూరు సమీపంలో మే 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో బీమాదారుడితో సహా కుటుంబ సభ్యులందరూ మృతి చెందారు. ఆ కుటుంబంలో మిగిలిన సురేంద్రరెడ్డికి బీమా చెక్కును అనంతపురం తపాలా ఎస్పీ హరిబాబు స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా మంగళవారం అందించారు. కార్యక్రమంలో ఐపీపీబీ శ్రీనివాసులు, ఇన్‌స్పెక్టర్లు ఉమామహేశ్వర్, రాజేశ్, పీఆర్‌ఐపీ ప్రమోద్ పాల్గొన్నారు.

ఘంటసాల జీవితం అజరామరం


విగ్రహావిష్కరణ చేస్తున్న మేయర్ వసీం తదితరులు

అనంతపురం కల్చరల్: ఘంటసాల జీవితం అజరామరం అని మేయర్ వసీం అన్నారు. మంగళవారం మధుర గాయకుడు ఘంటసాల విగ్రహాన్ని హౌసింగ్ బోర్డు రాజీవ్ చిల్డ్రన్ పార్కులో పాత పాటల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మేయర్ మాట్లాడుతూ ఘంటసాల అపర వాగ్గేయకారుడు అన్నమయ్యగా కీర్తింపబడినాడని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగార్జున రెడ్డి, ఖాజాతో పాటూ పలువురు ఘంటసాల అభిమాన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి తేనీటి విందు


ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అనంతపురం క్రైం: ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన తేనీటి విందుకు వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. పలు అంశాలపై వారు చర్చించారు. కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విద్యసలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టుగోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి మనందరి లక్ష్యం


కలెక్టర్ గౌతమి నిర్వహించిన ఎట్‌హోమ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

- ఎట్ హోమ్ కార్యక్రమంలో కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: జిల్లా అభివృద్ధి మనందరి లక్ష్యం .. ఈ దిశగా టీమ్ వర్క్‌తో అందరూ పని చేయాలి అని కలెక్టర్ ఎం.గౌతమి అన్నారు. మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఎట్‌హోమ్ కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ సలహాదారు (విద్య) ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర వసీం, ఏడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, ఎస్పీ కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ కుశాల్‌జైన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్య్రం సాధన కోసం అమరులైన వీరుల, త్యాగమూర్తులను స్మరించుకుంటూ వారం రోజులుగా నా భూమి- నాదేశం కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, ఆర్డీఓలు మధుసూదన్, రవీంద్ర, నిశాంత్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాటప్పగారి నరసింహారెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలి


శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రాప్తాడురూరల్: కాటప్పగారి నరసింహారెడ్డిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు పిలుపునిచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నాభూమి–నా దేశం నినాదంతో వసుధకు వందనం–నేలతల్లికి నమస్కారం–వీరులకు వందనం కార్యక్రమం మంగళవారం అనంతపురం రూరల్ మండలం పూలకుంటలో నిర్వహించారు. స్వాతంత్య్ర సమరయోధుడు కాటప్పగారి నరసింహారెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ వరలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ పుల్లయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కాటప్పగారి నరసింహారెడ్డి కుమారుడు, పూలకుంట సర్పంచ్ కాటప్పగారి కృష్ణారెడ్డి, కుమార్తె, ఎస్ఎస్‌బీఎస్ కళాశాల కార్యదర్శి డాక్టర్ నిర్మలమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మలిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నగేష్, రామదాసు, సచివాలయ ఉద్యోగులు, పాఠశాల హెచ్‌ఎం, టీచర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.